# గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసుల ఘన నివాళి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భంగా గురు వారం జిల్లా పోలీసు హెడ్‌క్వా ర్టర్స్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పోలీసులు ఘనంగా నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో అర్మడ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ఐలు నారాయణరాజు, నరసింహ, ఆర్ఎస్సైలు అశోక్, సురేష్, సాయిరాం, ఏఆర్ఎస్సైలు, అర్మడ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 31, జనవరి 2025 పేజీలు - 8

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా నిర్వహించాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై సమావేశం నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వెబెక్స్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ని జనవరి 29 నాడు విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఫిబ్రవరి 3 నాడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10న నామినేషన్లు వేయుటకు చివరి రోజు, ఫిబ్రవరి 11న నామినేషన్లు స్క్రూటిని, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి రోజు, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు. జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, ఎలక్షన్ సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు, ఎలక్షన్ డిటి వేణు, ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ఇలా
ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి
త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో
ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్
లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తు కమిటీ తీర్మానించింది. వంగమర్తి ఇసుక
రీచ్ నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ
ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ
సముద్రం, ఎస్ఎల్‌బిసి, మున్సిపల్ పనులు, వైటిపిఎస్, కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్
పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన
ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు
సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది.
అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్,
ఇరిగేషన్, పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు ఈ సమావేశానికి
హాజరయ్యారు.

# టి.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

8లో

# నకిలీ విత్తనాలతో రైతుల ఆందోళన


## – భారీగా నష్టపోతున్న రైతులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో నకిలీ విత్తనాల అమ్మకాలు జోరుగా పెరగడంతో జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ రైతులు ఆందోళన చెందుతున్నారు. గడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు రేగట్టి అరవిందు మునగాల మండలం తాడ్వాయి దగ్గర వెంకటాపురం గ్రామంలో యాసంగి పంటకు గాను ఏడు ఎకరాల భూమి కౌలు చేస్తున్నాడు. గడ్డిపల్లిలోని శ్రీవెంకటసాయి సీడ్స్ కంపెనీలో విత్తనాలు కొని వ్యవసాయం సాగుచేశాడు. పొలం పిలకలు రాకపోవడంతో నకిలీ విత్తనాలని గుర్తించి రైతు కుటుంబం గురువారం విత్తనాల కంపెనీ ముందు ఆందోళన చేసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. యజమాన్యం మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టారని,చావే శరణ్యమంటూ మాకు న్యాయం చేయాలంటూ వ్యవసాయ అధికారులను వేడుకొంటూ లబోదిబోమంటూ రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. పెన్‌పహాడ్ మండలం పొట్లపాడు, గరిడేపల్లి మండలం కుతుబ్‌షాపురం,నేరేడుచర్ల మండలం జాన్‌పహాడ్‌కు చెందిన రైతులు కూడా నకిలీ విత్తనాలతో భారీగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. యజమాన్యానికి ఎన్నిసార్లు ఫోన్‌చేసిన ఎత్తడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని మా కుటుంబాలు రోడ్డున పడుతున్న పట్టించుకునే నాధుడు కరువాయ్యారని చావు తప్ప వేరే మార్గం లేదని అన్నారు.

# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ

భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఉదయం గిరి ప్రదక్షిణ చేయడం జరిగింది పలువురు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా



ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి

మిగతా 2లో

# బండి సంజయ్ వాఖ్యలను ఖండిస్తున్నాం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : ప్రజా ఉద్యమ నాయకులు గద్దర్ పట్ల బిజెపి మంత్రి బండిసంజయ్ వాఖ్యలను ఖండిసున్నామని మాం మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్ తెలిపారు. గువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహనీయులను అవమానిస్తున్న బిజెపి పార్టి నాయకులు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దలిత,గిరిజన, ఉద్యమ నాయకుల పట్ల బిజెపి నాయకులు అసభ్యకరంగా మట్లాడుతూ తిరిగి సమర్ధించుకోవడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మహిళా అద్యక్షురాలు కాటమల్ల సుకన్య,మద్దెల ప్రభుదాస్, భైరు ప్రకాష్,అపరంజమ్మ,పుష్ప,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డ్రోన్ సహాయంతో టీ.బి. శాంపిల్స్ తరలింపు



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : అడ్డగూడూర్ మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీ.బీ.లక్షణాలు ఉన్న వ్యక్తుల నుండి శాంపిల్స్ తీసి డ్రోన్ ద్వార రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి అక్కడి నుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు ప్రాథమక ఆరోగ్యకేంద్రం డాక్టర్ భరత్ రాథోడ్ మాట్లాడుతూ ఈడ్రోన్ సేవల ద్వారా మారుమూల గ్రామాలకు వెళ్ళి టిబి లక్షణాలు ఉన్న వారి నుండి శాంపిల్స్ తీసి అసుపత్రులకు పంపి మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద,సూపర్‌వైజర్ సరోజ, వెంకటనర్సమ్మ, ఏఎన్ఎం మరుయారాణి,స్టాఫ్‌నర్స్ నాగమణి,ఎల్‌టి సునిత, ఫార్మాసిస్ట్ పవన్, విధ్యాసాగర్, నందకిషోర్,డ్రోన్ పైలెట్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కారుపోతుల యాకయ్య మృతి పట్ల సంతాపం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కారుపోతుల వెంకన్న తండ్రి కారుపోతుల యాకయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతి పట్ల ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, జి.రామచంద్రు గౌడ్, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎండి సమీర్, నగేష్, జి.నర్సింహా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఏం.ప్రదీప్ శర్మ పాల్గొన్నారు.

# పిఏసిఎస్ సొసైటీ ద్వారా ప్రజలకు సేవలు అందించి, అభివృద్ధి చేశా



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గత ఐదు సంవత్సరాల్లో పిఏసిఎస్ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు, ఎనలేని సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందిన చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా 1109 మందిని సభ్యులుగా చేర్చుకున్నట్లు తెలిపారు.ఐదు సంవత్సరాల్లో క్రాప్ లోన్లు 690మందికి నాలుగు కోట్ల 31 లక్ష రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు.ఐదు సంవత్సరాల్లో లాంగ్ టర్మ్ మాడిగేజ్ లోన్లు రెండు కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు నాలుగు లక్షల రూపాయలు అందజేసినట్టు తెలిపారు. పిఏసిఎస్ కార్యాలయం ఆవరణలో నూతన షాపింగ్ కాంప్లెక్స్‌ను 32 లక్షల 85 వేలతో నిర్మించినట్లు తెలిపారు. సొసైటీ బి గ్రేడ్ 10 లక్షల 46వేల రూపాయల లాభంతో నడుస్తుందన్నారు. గతంలో క్రాప్ లోన్లు తీసుకున్నవారు చెల్లించి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. లేని పక్షంలో లోను చెల్లించని వారికి నోటీసులను జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ చైర్మన్ పిన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ కల్లూరి నరసింహారెడ్డి, డైరెక్టర్లు పోరెడ్డి మాధవి లత, గిద్దె అండమ్మ, చెక్కల మల్లేశం, భూక్య నర్సింలు, చింతపండు చంద్రమౌళి, దాసరి నర్సింహులు, జెల్ల వెంకటేశం, వేముల లక్ష్మీనరసయ్య, బానోతు బిచ్చ, దుబ్బల రామచంద్రయ్య సీఈవోలు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, సిబ్బంది బైండ్ల భాగ్యమ్మ పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన్‌లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు




కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. పెన్షనర్లు తప్పనిసరిగా కార్యాలయంలో జరిగే వేడుకలకు హాజరు కావాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అమృత రెడ్డి, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్ రావు, భ్రమరాంబ, శోభ, గడ్డం. నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ

(మొదటిపేజీ తరువాయి)

దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలన్నీ 420 పథకాలే

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు ముమ్మాటికి 420 పథకాలే అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ హామీలను ఇచ్చి 420 రోజలు గడుస్తూన్న అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలన్నీ 420 పథకాలని విమర్శించారు.6 పథకాలో ఒక్కటైన పూర్తి స్థాయిలో అమలు చేశారా అని ప్రశ్నించారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజలు గడుస్తున్న ఇంతవరకు అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గు చేటని అన్నారు.బీఆర్ఎస్ హయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్దాలు చెబుతున్నారని,అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏం చేసిందని అన్నారు.అధికారం కోసం అమలు కాని హామీలను ఇచ్చి అటూ నిరుద్యోగులను,ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు.2లక్షల ఉద్యోగాల గురించి నిరుద్యోగులు ప్రస్తావిస్తే కొట్టి జైలో పెడుతున్నారని అన్నారు.కేసీఆర్ రైతులకు రుణమాఫీ,రైతు బంధు,రైతు భీమా అనేక సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేశారని,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేసీఆర్,కేటీఆర్‌లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.రైతు బంధు 15వేలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు 12వేలకు కుదించి రైతులను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రజలకు ఏదో మంచి చేసినట్టు విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వలన గురుకుల పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అనేక మంది విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గురుకుల విద్యార్థులు చనిపోతే ఒక్క రివ్యూ సమావేశం పెట్టి సమస్యను పరిష్కరించడంలో విఫలమైయ్యారని అన్నారు.గ్రామ సభలల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో,కాంగ్రెస్ గుండాలతో కొట్టించి జైలుకు పంపుతున్నారని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్న ఇంత వరకు హామీలను అమలు చేయనందున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదే నరేందర్ రెడ్డి,మల్లగారి శ్రీనివాస్,కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,గుంటిపల్లి లక్ష్మీనారాయణ,గోళి సంతోష్ రెడ్డి,పిట్టల అశోక్,సంకూరి నాగరాజు,అల్వా మోహన్ రెడ్డి,వాకిటి బస్వారెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్,మాజీ ఎంపీటీసీ బాలచందర్ గౌడ్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,కొలను దేవేందర్ రెడ్డి,పంజాల రమేష్,మిట్టు,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అల్వా కాటం గౌడ్,పచ్చిమట్ల వంశీ,పరంకుశం,పిట్టల క్రిష్ణ,వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొప్పోల్ గ్రామ శివారులో పేకాటరాయుళ్ల అరెస్టు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గురువారం కొప్పోలు గ్రామ శివారులో గల బల్గూరు నగేష్ తోటలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా గుర్రంపోడు ఎస్ఐ సిబ్బందితో కలిసి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని చూసి ఇద్దరు వ్యక్తులు పారిపోగా నిర్సనమెట్ల లవకుమార్, బెజవాడ మహేష్ అను ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 3000 రూ నగదు, 2 సెట్ల కార్డులు స్వాదీనపరుచుకొని కేసు నమోదు చేసినారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన

## హామీలు అమలు కాలేదు

### కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు గాంధీనగర్ వద్ద, గాంధీ విగ్రహానికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్న వాళ్ళు ఇచ్చిన 420 నేటికి నెరవేరలేదు అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డిలో మార్పు వచ్చి ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మిట్ట వెంకటయ్య, ముక్కెర్ల సతీష్, ఆకుల శ్రీనివాస్, గడ్డం చంద్రం, దేవపూజ అశోక్, అంకం నర్సింహ, నజీర్, కల్వకొలను సతీష్ రాజ్, పయ్యావుల శ్రీనివాస్, దావూద్, వాసం రమేష్, బండ రామస్వామి, సయ్యద్ బాబా, యాకూబ్, ర్యాకల రాజు, ఆకుల శేఖర్ తదితరులున్నారు.

### ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాలలో

## ట్రాఫిక్ మీద అవగాహన

### గుట్ట ట్రాఫిక్ సిఐ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం స్థానిక జూనియర్ కళాశాల నందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ ట్రాఫిక్ మీద అవగాహన కల్పించుటకు ప్రత్యేకంగా బోధించడం జరిగింది. ఈ అవగాహన తరగతి నందు హెల్మెట్, సీట్ బెల్ట్ వల్ల ఉపయోగాలు, రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయి, ఎంత వయసు వచ్చేవరకు డ్రైవింగ్ చేయవలెను, మైనర్లు డ్రైవింగ్ చేస్తే అందుకు సంబంధించిన పనిష్మెంట్లు, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రిబుల్ రైడింగ్ వల్ల నష్టాలు విశదీకరించడం జరిగింది. ఈ ట్రాఫిక్ అవగాహన తరగతి నందు కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్, యాదాద్రి ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది సలీం, మహేందర్ రెడ్డి, కాశి, నరేష్, హనుమంతు, కళాశాల అధ్యాపకులు మహేందర్, రాంబాబు, జ్యోతి, ప్రసన్నలక్ష్మి, వెంకటకృష్ణ, పూజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో మెగా జాబ్ మేళా

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకెల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చింది ఈరోజు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేయడం చాలా సంతోశమన్నారు. మీ అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీరి కళాశాల గురించి తెలిపిన సమస్యలల్లో బస్సు సౌకర్యం, అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఆరో ప్లాంట్ అతి తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను, వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో, ఏఈకి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షీభా, జ్యోతి శంకరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### మహాకుంభ సంప్రోక్షణ

## ఉత్సవముల ఏర్పాట్ల పనుల పై సమీక్ష

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో గురువారం ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్, కమీషనర్ దేవాదాయ శాఖ అధికారులు యాదాద్రి ఆలయానికి వచ్చిన ఎం.హన్మంత రావు ఐ.ఎ.ఎస్ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలయ ఈవో భాస్కర్ రావు, సమక్షములో తేది : 19.02.2025 నుండి తేది :23.02.2025 నిర్వహింపబడు మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవములు ఏర్పాట్ల పనుల పై జిల్లా అధికారులు, యాదాద్రి దేవస్థాన ప్రధానఅర్చకులు,ఆలయ అధికారులచే దేవస్థాన కార్యాలయము నందు సమీక్షా సమావేశము నిర్వహించారు. ముందుగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ ఎన్. శ్రీధర్ వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి నారు. వీరికి ఆలయ ఈవో లడ్డు ప్రసాదము, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశములో తేది:23.02.2025 మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమ నిర్వహణకు సంబందించి చేపట్టవలసిన చర్యలు, ఆలయానికి వచ్చే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఏర్పాట్లకు, భక్తుల సదుపాయములకు సంబందిత శాఖల అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అత్యంత ప్రధాన ఆలయ స్వామి వారి దివ్యవిమాన స్వర్ణగోపుర పూజా కార్యక్రమములను శాస్త్రోక్తముగా, వైభవోపేతముగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయముతో ఈ కార్యక్రమమును దిగ్విజయము చేయుటకు సూచించారు. దేశవ్యాప్తముగా యున్న అన్ని పుణ్య నదుల నుండి పవిత్ర పుణ్య జలం సేకరించి మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించుటకు సంకల్పింపించారు. దేవస్థాన అర్చక, వేదపండితులను పవిత్ర నదీ జలాల సేకరణకు పంపబడు కార్యక్రమమమును ఎన్.శ్రీధర్ కమీషనర్ దేవాదాయ శాఖ ఎం.హన్మంత రావు జిల్లా కలెక్టర్, ప్రారంభించారు. ఈ సమీక్షలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, వీరారెడ్డి అదనపు కలెక్టర్, లక్ష్మికాంతరావు అదనపు డిప్యూటీ కమీషనర్, కృష్ణారెడ్డి ఆర్డీవో భువనగిరి, ఎ.సి.పిలు సైదులు, రమేశ్, జిల్లా అగ్నిమాపక శాఖాధి కారులు, ఇంజనీరింగ్ అధికారులు పోలీస్ ఇన్స్‌పెక్టర్లు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను విజయవంతం చేయండి

అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : యాదాద్రు భువనగిరిఅడ్డగూడూర్ మండలం రాపాక(డి) గ్రామంలో ఫిబ్రవరి123 తేదిలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను విజయవంతం చేయవంతం చేయాలని క్రీడల కార్యనిర్వాహణ అధ్యక్షులు ముక్కాముల శ్రీకాంత్ యాదవ్ కోరారు. ఈ క్రీడోత్సవాలకు వచ్చే క్రీడాకారులకు భోజన వసతి ,వసతి గృహం సౌకర్యం ఉంటుందని అన్నారు. విజేతలకు ముదటి బహుమతి 40,116,రెండవ బహుమతి 30,116,మూడవ బహుమతి 25,116,నాల్గొవ బహుమతి 20,116, ఐదవ బహుమతి 15,116,ఆరవ బహుమతి 10,116 ఇవ్వబడుతుందని ప్రకటించారు.ఆసక్తి కల వారు 9676841956, 9618800838, 9705530224, 901037473 నెంబర్లుకు సంప్రదించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరుశరాములు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. మహేష్,ముక్కాముల మహేష్,ఉమేష్,రవి,సంపత్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో నరసింహ స్వామికి వినతిపత్రం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో కొనసాగుతున్న జై భవాని జ్యూవెలర్స్ యజమాని జితేందర్ బాధితుల నిరసన దీక్ష..నాలుగవ రోజుకు చేరింది. మొదటగా మూసి ఉన్న నగల వ్యాపారి దుకాణం ముందు నిరసన దీక్ష చేపట్టి, ర్యాలీ ద్వారా వైకుంఠ ద్వారం మెట్ల దారి వద్ద పూజలు నిర్వహించి, తమకు న్యాయం జరిగి తమ డబ్బులు తిరిగి వచ్చేలా చూడు, నరసింహస్వామి అంటూ వినతి పత్రములను హుండీలో సమర్పించిన బాధితులు పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు తమ సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్ట వీరేశం, గుండు జ్యోతి, సంతోష్ రెడ్డి, తదితర బాధితులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మాజీ జడ్‌పిటిసి, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు ఇచ్చిన పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మండలంలోని లింగగిరి గ్రామంలోని గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేని నివాళులర్పించినంతరం రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధిని ప్రసాదించాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌నభీ,మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి,షేక్ అలీ,కీత జయమ్మధనమూర్తి, గల్లా సైదులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల నాయకులు కాసర్ల నాగేశ్వరరావు, మేడి రాము, లక్ష్మణ్,దావీద్,సుందర సత్యనారాయణ,ఇస్మాయిల్,కృష్ణ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు పొందిన అధికారులకు సన్మానం

దామరచర్ల, మేజర్‌న్యూస్ ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అవార్డులు పొందిన మండల తహసీల్దార్ జవహర్‌నాయక్, మండల వైద్యాధికారి ఆడావత్ నాగేశ్వరరావును సేవాలాల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ ఇరువురు అధికారులు వృత్తిపరంగా చేసినటువంటి శ్రమను,పనితనాన్ని గుర్తించి అవార్డులు రావడం గిరిజన జాతికి గర్వకారణమన్నారు.వృత్తిపరంగానే కాకుండా గిరిజన జాతి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.మండలంలో ఉత్తమ అధికారులుగా ఎన్నికైన ఇరువురు రాబోయే కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు రాష్ట్ర స్థాయిలో అవార్డులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనులకు ఆపద వచ్చిన సమయంలో ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ మోహన్‌నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు వీరానాయక్, సచిన్‌నాయక్, సేవాలాల్‌నాయకులు బాబునాయక్, ప్రసాద్‌నాయక్, అమృనాయక్, మున్నానాయక్,మహిళా నాయకురాలు శారదా, మంగతానాయక్‌లు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ గురించి అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కుష్టు వ్యాధి నివారణ గురించి అవగాహన సదస్సును యాదగిరిగుట్ట పిహెచ్సి ఆధ్వర్యంలో డాక్టర్. పావని, డాక్టర్ హరీష్‌లు స్థానికంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని, డాక్టర్ హరీష్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి భారిన పడిన వారిని దూరంగా పెట్టవద్దని వారికి సరైన అవగాహన కల్పిస్తూ వ్యాధి నివారణకు సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధి నివారణ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. శరీరంపై మచ్చలు, ఏర్పడి, స్పర్శ కోల్పోయి, మచ్చలను తాకినప్పుడు నొప్పి కలిగితే అటువంటి దానిని నివారించేందుకు వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని అన్నారు. నివారించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధి నివారణ పట్ల అవగాహన కలిగి ఉండి తోటి వారికి దానిపై వివరించి తగు జాగ్రత్తలు తీసుకునేలా చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారు వెలిబుచ్చిన సందేహాలకు డాక్టర్లు వివరణ ఇచ్చారు.

# మున్సిపాలిటి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట మున్సిపాలిటి ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు గురువారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి, ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా సక్రమంగా నీటిని సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజల నుండి రావల్సిన ఇంటి పన్నులు, నల్లా బిల్లులు వంద శాతం వసూలు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలు, విద్యుత్ శాఖ నుండి రావల్సిన ఇంటి పన్ను వసూల్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేసిన, అదనపు అంతస్తులు, పెంట్‌హౌజ్‌లు నిర్మాణము చేసిన టౌన్‌ప్లానింగ్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ సర్టిఫికెట్లను జారీలో నిబద్ధతో జారీ చేయాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్, ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, శానటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఓ కళ్యాణి, టిపి ఎస్ శశికుమార్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్‌లు ఎంటి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్‌కుమార్, యాదగిరి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అధికారికి పూలమాలలు, బోకెలు, శాలువాలతో సన్మానించారు.

### చౌటుప్పల్ హైటెక్ మోటార్స్ షోరూమ్‌లో

# హీరో డేస్టిని 125 వాహనం ప్రారంభం

### చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని హైటెక్ మోటార్స్ షో రూమ్‌లో నూతనంగా వెలువడిన హీరో డేస్టిని 125 స్కూటర్ చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ చేతులమీదుగా గురువారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇట్టి అవకాశన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం షోరూం యజమాని బొంగు రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న స్కూటర్ రంగంలో సరికొత్త హంగులతో వాహనదారులు అనుకున్న అన్ని రకాల నైపుణ్యాలతో స్కూటర్స్‌లో అన్ని రంగాల్లో ఇప్పటిదాకా అగ్రగామిగా అన్ని మోడల్స్ దీటుగా హీరో డెస్టిని 125 అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఉన్న ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గుండెగోని లింగస్వామి గౌడ్, ఉప్పుగుల శ్రీనివాస్,చెరుకు సత్యనారాయణ తదితర షోరూం బృందం పాల్గొన్నారు.

# శివయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వేముల రాము తండ్రి వేముల శివయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల భాను కిరణ్ లు వేరువేరుగా శివయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, నాయకులు సోమిరెడ్డి, పసుల యాదగిరి, ములకలపల్లి గణేష్, బొల్లెపల్లి సాయి,మూడు మోహన్ నాయక్, కిరణ్, గాజుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

### బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతల రామ్మూర్తి గౌడ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ ట్యూషన్ ఫీజుల పట్ల నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తుందనీ రాష్ట్ర విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ రాక విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు గడిచిపోతుంది. అయినా కూడా గడిచిన తెరాస ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థులకు రావలసిన నాలుగు సంవత్సరాల రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్, ట్యూషన్ ఫీజ్, ఇవ్వకుండా నానా అవస్థలకు గురిచేస్తుందనీ, నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియాంబర్స్‌మెంట్, రాక ఇంజనీరింగ్, ఇంటర్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కూడా ఆస్తులను అమ్ముకొని తాకట్టు పెట్టుకొని విద్యార్థులకు చదువు చెబుతున్నారు. వారి పట్ల కనికరం లేకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఒకపక్క కాలేజీ యజమాన్యాలు మరొక పక్క ప్రభుత్వ నిర్లక్ష్యాలు రెండిటి నడుమ విద్యార్థులు చదువుకు దూరమై కనీసం పరీక్ష ఫీజులు కట్టలేక ల్యాబ్ సెంటర్ల దగ్గర రక్తాన్ని అమ్ముకొని పరీక్ష ఫీజులు కట్టుకోవాల్సిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతుందని, ఇంతటి దుర్మార్గమైనటువంటి పరిస్థితి భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని మాటలకే పరిమితైన ఈ ప్రభుత్వాన్ని ఇక సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దావూస్కు వెళ్లి కోట్ల రూపాయలు తీసుకొచ్చాను అన్న ముఖ్యమంత్రి ఆ డబ్బులు అన్ని ఏం చేస్తున్నారని వాళ్ళ అడ్వటైజ్మెంట్లకు, యాడ్లకి ఇచ్చే వంతు ఖర్చు పెడితే డిగ్రీ ఇంటర్ ఇంజనీరింగ్ కళాశాలల సగం రియంబర్స్‌మెంట్‌లు వస్తాయని దాంతో కొంచెం కళాశాలలో ఉపశమనగా మారుతుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుపెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తల తోక లేని పనులు గడిచిన ప్రభుత్వంలో చేయడం వలనే వారిని గద్దించామని ఈ విషయాన్ని ఇప్పటి ముఖ్యమంత్రి ఎప్పుడూ మర్చిపోవద్దని ఇక పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అనే విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థులు గుర్తించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి అసెంబ్లీ సమావేశాల వరకు విద్యార్థులకు రావాల్సిన పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ట్యూషన్ ఫీజులు అద్దె భవనాల అద్దెలు మెయింటెనెన్స్ ఇవన్నీ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించకపోతే అసెంబ్లీనీ ముట్టడిస్తామని సచివాలయాన్ని ముట్టడిస్తామని తక్షణమే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘం,ఎంబీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

### యూనిటీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో

# స్మార్ట్ ఫోన్ పై అవగాహన

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు-స్మార్ట్ ఫోన్స్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతం అయినా రాయగిరి వెళ్లి తాము తయారు చేసినటు వంటి ప్రశ్నావళి పత్రంలో ఉన్న ప్రశ్నలు అడిగి సమాధానాలు సేకరించారు. ఈ ప్రశ్నల్లో భాగంగా వినియోగదారుని కొనుగోలు శక్తి, అభిరుచులు, ఆలోచన విధానాలు, వివిధ రకాల బ్రాండ్లు వాటి ధరలు, తయారీల గురించి, వినియోగ దారుల హక్కుల గురించి స్మార్ట్ ఫోన్స్ వల్ల ప్రయోజనాలు వాటి వల్ల కలిగే ఆటంకాలను ఎలా అవరోదించాలి గురించి పరిజ్ఞానం కల్పిస్తూ వినియోగదారుల ను చైతన్యవంతులుగా నాణ్యమైనటువంటి వస్తువు సేవలు గురించి అద్భుతమైన సదస్సు విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత,ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, మరియు కళాశాల ఏఓ పి సునీత కళాశాల హెచ్వోడి జి సురేష్ అధ్యాపక బృందం వి.రాధ, వి.లతా, సంపత్, భరత్, నాగరాణి యమునా, నరేందర్, ఉమా, క్రాంతి కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### డీఎంహెచ్ఓ కోటాచలం

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్సను, ఫార్మసీ ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు ఉన్నాయా లేవా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించరాదని సిబ్బందికి సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ (కుష్టు) వ్యాధి కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్, యస్ యన్ శైలజ,హెచ్ఎస్ చిన్ని, శ్రీలక్ష్మి ,ప్రజలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ వడ్రంగికి ఆర్థిక సహాయం

భువనగిరి, మేజర్‌న్యూస్ : విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘం భువనగిరి సంఘ సభ్యులు కలకొండ వెంకట చారి అనారోగ్య కారణాల వల్ల అతని కాలు కొట్టివేయడం జరిగింది. ఇతనికి సహాయంగా సంఘం నుండి 20వేల రూపాయలు విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్షులు చెన్నోజు నరేంద్ర చారిఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పిటల్ సనత్ నగర్ కు వెళ్లి అతనికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చెన్నోజు బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారి పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు రాష్ట్ర అసోసియే ట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య, జిల్లా నాయకురాలు కే.లీలావతి, బి.సైదమ్మ వివిధ సోదర సంఘాల నాయకులు జి.సురేష్ రెడ్డి, కేతవత్ రవీందర్ నాయక్, ముక్కెర్ల యాదయ్య, కడెం సోమయ్య, పి.మధుసూదన్, విజయ్ కుమార్, వనం వెంకటేశ్వర్లు, కందుల ఉపేందర్, అప్పయ్య, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డిల ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడలోని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నివాసం నందు ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మండలంలోని అన్ని గ్రామాలలో ఎగరవేయాలని, బిఆర్ఎస్ నాయకులు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, గ్రామాల్లోని నాయకులు అందరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ఉపాధ్య క్షులు కృష్ణానాయక్, వైస్ ఎంపీపీ రామ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గుర్రం వెంకట రెడ్డి మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్, త్రిపురవరం మాజీ సర్పంచ్ మందడి రంగారెడ్డి, ఈదుల కృష్ణయ్య,కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి, హనుమంత వెంకటేశ్వర్లు, ధరావత్ సైదులు, గద్దె రామారావు, గొట్టేముక్కుల బాబురావు, రామకోటయ్య, నాగార్జున, వేదాంత రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ వర్ధంతి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో మహాత్మగాంధీజీ 74వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను అందరూ అనుసరించాలన్నారు. కార్యక్రమంలో ఓరుగంటి నరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, నీరుమళ్ల నరసింహారావు, మాశెట్టి అనంతరాములు,ఉప్పల రమేష్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్, కుక్కడపు కోటేశ్వర రావు,బచ్చు రామారావు, అశోక్, జూలకంటి ఉపేందర్, చేపూరి అనంతరాములు, వంకాయల పద్మావతి, ఆరేటి వెంకటలక్ష్మి, కరాలపాటి పాపా రావు, వీరవెల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటే శ్వర్లు, పొలిశె ట్టి ఝాన్సీరాణి,ప్రవళి,కొండా లీల పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్



ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు.మొదటగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిప్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ గౌడ్‌లు మాట్లాడుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తయిన ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరరర్చాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పచ్చిపాల ఉపేందర్, కెఎల్ఎన్‌రెడ్డి, పారేపల్లి నరసింహారావు, రామిశెట్టి రాము,సిగ సత్యనారాయణ, గొబ్బి రాము,జడ అంజి, చికాకోళ్ల శ్రీనివాసచారి, షేక్ రఫీ,కస్తాల రామకృష్ణ, వేముల అఖిల్, అమరోజు నాగరాజు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** జాతిపిత మహాత్మాగాంధీ శాంతి, సత్యాగ్రహం పద్ధతులలో దేశ




ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాలతో మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఎంజి రోడ్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి కక్కిరేణి శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని దేశప్రజలలో చైతన్యం నింపి మహాత్మాగాంధీ బ్రిటీష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్య తీసుకుని వచ్చారన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, ధర్మం, గ్రామ స్వరాజ్యం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, తాజా మాజీ కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బచ్చలకూరి శ్రీనివాస్, నాగుల వాసు, ఇస్రార్ అహ్మద్, కుందమళ్ళ శేఖర్, రాంరెడ్డి చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, కొరివి వెంకన్న, ఆలేటి మాణిక్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలో వాసవి,వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ



వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానకూడలి వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు,కందిబండ శ్రీనివాసరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు,గెల్లి లక్ష్మీప్రసన్న, ఈగ శ్రీనివాసరావు, అయిత సుమంత్, చెరుకు కవిత, మాశెట్టి లక్ష్మయ్య, ఊటుకూరి నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు, తడకమళ్ల పరమేశం, తాళ్లూరి శ్రీనివాస్, జూలూరి అశోక్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, వెంపటి వెంకన్న, పొలిశెట్టి రవి, అనంతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం :** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గురువారం బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళుల్పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి డిక్షరేషన్ల పేరుతో ప్రకటించిన 6 గ్యారంటీలను 420 హామీలను సంవత్సరం తిరిగేలోపు అమలు చేస్తామని చేపి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయకుండా విస్మరించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా, జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, మురలీధర్ రెడ్డి, మాజీ చైర్మన్ జక్కిడి ధన్వంతరెడ్డి, మండల నాయకులు చిలువేరు బిక్షం, తెలంగాణ బిక్షం, శివరాత్రి విద్యాసాగర్, బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, పానుగోతు పాండురంగ నాయక్, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులుపాల్గొన్నారు.

**తిరుమలగిరి :** మహాత్మగాంధి వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటి



కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలొ ఉన్న గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. ఈ కర్యక్రమంలో మాజీ జెడ్పటిసి దూపటి అంజలి,నరోత్తంరెడ్డి, యాకూబ్ నాయక్ఇకందుకూరి బాబు,యాకూబ్ పాషా,లింగయ్య,నాని,సుమంత్ పాల్గొన్నారు.


**మోత్కూరు :** తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మోత్కూర్, అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ శ్రేణులు గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 అబద్ధపు అమలు కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయినప్పటికీ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంలో పలువురు నాయకులు ఆరోపించారు.





**యాదగిరిగుట్ట :** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గాంధీజీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** జాతపిత మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవా




లని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య అన్నారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు అంకితమై ముందుకు సాగాలని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పల్లపు బాలయ్య ఆధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు కార్యకర్తలు యాదగిరిగుట్టలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని అన్నారు. మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస పద్ధతులను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పల్లపు రవి, కొమ్మరాజు రాజు, ఆ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ పల్లపు తిరుపతి పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ నేతలకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మండల సెక్రెటరీ జనరల్ షగర్ల పరమేష్ ,భూక్య రవీందర్ నాయక్, బద్దు నాయక్, భాస్కర్ నాయక్, పుట్ట సాయి, ఎండి రెహమాన్, చింతపండు చంద్రమౌళి, గడ్డమీది యాదగిరి, వేముల లక్ష్మీ నరసయ్య, మాన్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** గాంధీ ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మాల్ నల్గొండ ఎక్స్ రోడ్లో గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, వి.కే.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. భాజపా ఆధ్వర్యంలో గాంధీ మహాత్మునికి ఘనంగా నివాళులర్పించారు.



# మోత్కూరుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ కళానేతల ప్రచార యాత్ర



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికై ఈనెల 7వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొదలైన దండోరా సాంస్కృతిక కళానేతల ప్రచార యాత్ర గురువారం మోత్కూర్‌కు చేరుకుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ వివిధ నియోజకవర్గ, మండలాల నుండి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి 24వ రోజు మోత్కూరుకు చేరుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఘనంగా డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమైనది కాబట్టి 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదుల మద్దతుతో కొనసాగుతున్న ఉద్యమమని తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకునే అధికారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించడం జరిగిందని, సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశంలోనే ఎస్సీ వర్గీకరణ మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని చెప్పినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో మాల రాజకీయ నాయకుల ఒత్తిడికి తల ఒగ్గి తెలంగాణలో అమలు చేయకుండా తీవ్రమైన జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఇక ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన సభా కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు ప్రతి ఇంటికి ఒక డప్పు చొప్పున తీసుకొని వేల సంఖ్యలో హైదరాబాద్ నగరానికి కదిలి రావాలని తెలిపారు. మన గుండె చప్పుడు ప్రపంచానికి వినిపించాలని అందుకు ప్రతి ఒక్కరు ఉద్యమానికి సంసిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మండల ఇంచార్జీ కూరెళ్ల శ్రీరాములు, పట్టణ కన్వీనర్ గజ్జెల్లి వినోద్, సీనియర్ నాయకులు మెంట నగేష్, పల్లె భిక్షం, మెంట నర్సింహ్మా, కందుకూరి ప్రకాష్, మెంట సురేష్, గణపాక నవీన్, కూరెళ్ల కుమార్, తొంట ఉప్పలయ్య, సుంకిశాల యాదయ్య, బోడ సోమ నర్సయ్య, కానుకుంట్ల నవీన్, భూషి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాచారం కాంగ్రెస్ నుండి బి.ఆర్.యస్‌లో చేరిక

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో మాడుగులపల్లి మండలం దాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, దేశోజు రామాచారి, లేళ్ళ సందీప్ రెడ్డి, తమ అనుచరులతో కలిసి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు, కంచర్లవారికి, గులాబీ కండువ కప్పి సాదరంగా పార్టీకిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని, వాళ్ల పార్టీ నాయకులే ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వీరిద్దరి చేరికతో నల్లగొండ నియోజకవర్గం పూర్వ వైభవానికి తొలిమెట్టని అన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులకు.. రైతులకు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాల పట్ల బయటికి వచ్చి ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రామాచారి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆశలు పెట్టుకుని ప్రజలు మార్పుకోరి కాంగ్రెస్ పార్టీని అధికారులకు తెచ్చుకుంటే కాంగ్రెస్ నాయకులు పార్టీ ప్రజలను కార్యకర్తలు పట్టించుకోకుండా స్వలాభం చూసుకుంటున్నారని.. సంవత్సర కాలంలోనే ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనబరుస్తున్నారని.. తాము అనేక మార్లు పార్టీ దృష్టికి తీసుకపోయిన.. పట్టించు కునే పరిస్థితి లేదని.. ప్రజలు మళ్లీ కేసిఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని.. అందుకే తాము కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ చేరున్నామని.. భవిష్యత్తులో చాలామంది ఆ పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, లొడంగి గోవర్ధన్, కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, గాదె వివేక్ రెడ్డి, స్థానిక నాయకులు ఎర్రమాత శ్రీనివాస్ రెడ్డి బుర్రి సందీప్ పగిళ్ల వెంకన్న కుంట్ల ఆంజనేయులు ఎర్రమద ప్రభాకర్ రెడ్డి చంద్రారెడ్డి పిల్లి కోటేష్ బెక్కం సతీష్ పగిళ్ల సతీష్ సుమన్ నాగరాజు సతీష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : కల్వకుంట్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంఘీభావం తెలిపారు.అనంతరం మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం చాలా విడ్డూరమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఈ పోరాటం నిర్వహిస్తున్న యువజన, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ప్రకటించాలని అంతేకాకుండా ప్రతి ఒక్క పేదవానికి ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డును ఇవ్వాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కల్వకుంట్ల నుండి వేల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిరియాల భరత్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు నారగోని నరసింహ, బొందు పెద్ద అంజయ్య, పగిళ్ల మధు, బొందు సుందరయ్య, భయ్యా అంజయ్య, జడిగేలా అంజయ్య, మాజీ సర్పంచ్లు సింగపంగా గౌరయ్య, బొందు నాగమ్మ, డివైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, కుక్కల మహేష్, పగిళ్ల సాయి తేజ,గీత కార్మిక సంఘం నాయకులు కట్ట మారయ్య, కుక్కల అంజయ్య, సింగపంగా ఎల్లయ్య, రజక సంఘం నాయకులు పగిళ్ల అంజయ్య పాల్గొన్నారు.

# గొర్ల కాపరులకు ఇచ్చిన ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలి

## జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : గొర్ల కాపరులకు ఇచ్చిన ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం యాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం చౌటుప్పల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గడగోటి జంగయ్య అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పాల్గొని మాట్లాడారు. గొర్రెల మేకల పెంపకదారుల పోరాటం ఎన్సీడీసీ ద్వారా లక్ష రూపాయల చొప్పున సహకార సంఘం ద్వారా భూములను మాటిగేట్ చేసుకొని ప్రస్తుతం వడ్డీతో కలిసి మూడు నాలుగు రెట్లు పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, మండల కార్యదర్శి కొండ శ్రీశైలం, జనగల యాదయ్య, ఐలయ్య, శంకరయ్య పవన్,బాలరాజు,గజ్జి పాండు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన రావుల రమేష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల మండలం నూతన మండల అభివృద్ధి అధికారిగా జూలకంటి మాధవ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఘట్టుప్పల్ నూతన మండలంగా ఏర్పాటు అయినప్పటికినీ పూర్తి స్థాయిలో మండల పరిషత్ కార్యాలయం లేకపోవడం వలన మండల పరిధిలోని లబ్దిదారులు చందూరు, మునుగోడు మండలాలకు వెళ్లేవారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్దిదారులకు ఇబ్బందులు పడవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో పూర్తి స్థాయిలో మండల పరిషత్ కార్యాలయంను మండలంలో ఏర్పాటు చేయడం ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట యాదగిరిరెడ్డి, శ్రీరాములు, రాజు, ఇన్నారెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నుల పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : లయన్స్‌క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో దాత రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వరరావు సహకారంతో మండలంలోని సోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సేవలు అందిస్తుందని, సేవామార్గంగా పేదలకు సాయం చేయటం గర్వంగా ఉందన్నారు.కార్యక్రమంలో జోన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్ పర్సన్ పటేల్ రమేష్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిత్రం విశ్వనాథం, సరికొప్పుల నాగేశ్వరరావు,పాఠశాల హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు వినోద్‌కుమార్,అశోక్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్ఐగా ప్రమోషన్ పొందిన సైదయ్యకు ఘన సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పబ్లిక్ క్లబ్‌లో మిత్రమండలి సభ్యులు ముత్తినేని సైదయ్య ఇటీవల ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా కోదాడ మిత్రమండలి సభ్యులంతా కలిసి గురువారం శాలువా, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ముత్తినేని సైదయ్య నిబద్ధత, అంకితభావంతో పని చేశారని వారి సేవలను కొనియాడారు. పదోన్నతి లభించడం విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని ఇటువంటి పదోన్నతులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు, ఎస్ ఆర్ కే మూర్తి, ముత్తవరపు పాండురంగారావు, పైడిమర్రి సత్తిబాబు, పట్టాభి రెడ్డి, పోటు రంగారావు, యలమందల నరసయ్య, నాగేశ్వరరావు, పాశం నాగిరెడ్డి, కరుణాకర్, శ్రీనివాసరావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలో ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 5వరకు 400కేవీ విద్యుత్ లైన్ దామరచర్ల నుండి చౌటుప్పల్ వరకు నూతన లైన్ ఏర్పాటు చేస్తున్న కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీదేవిగూడెం, తుర్కాని బావి గ్రామాలలో నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందనీ, గుర్రంపోడు, పోచంపల్లి, పిట్టలగూడెం, కొప్పోల్ సబ్‌స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలకు 4 గంటలు త్రీ పేస్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. తిరిగి 4గం.ల ఆ సప్లై అంతరాయాన్ని సా.5గం.ల నుండి 9గం.ల వరకు అందిస్తామని ఆయన అన్నారు. రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుంట్లోరిగూడెం గ్రామానికి పల్లె బోయిన పిచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న గుంట్లోరిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం మహేష్ యాదవ్ గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.5000 రూపాయలను కుటుంబ సభ్యులను అందేశారు. కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని ఆయన ఆ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్రె సింహాద్రి యాదవ్, బొల్లం శ్రీశైలం యాదవ్, గడగోటి నవీన్ యాదవ్, జంగిలి పరుశురాం, పోషగోని నరసింహ యాదవ్, సాగర్ల గోపాల్ పాల్గొన్నారు.



సూర్య

31-01-2025 శుక్రవారం

# ఆరుబయట ఆహారం తిని ఐదుగురు విద్యార్థినీలకు అస్వస్థత

### తక్షణమే స్పందించి మెరుగైన చికిత్స

### ఆరోగ్యం మెరుగవడంతో తిరిగి హాస్టల్‌కు విద్యార్థినులు

### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ఆరు బయట ఆహారం తిని అస్వస్థతకు గురైన ఐదుగురి విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరినగర్ గిరిజన బాలికల వసతి గృహంలో ఐదుగురు విద్యార్థినీలకు బుధవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారనీ, ఈ విషయంలో వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టామని చెప్పారు. బయట కొనుగోలు చేసిన సమోసాలు తిన్న విద్యార్థినీలే అస్వస్థతకు గురైనట్లు అధికారులు గుర్తించారన్నారు. విద్యార్థినిలు కళ్ళు తిరిగి స్పృహ తప్పి పడిపోవడంతో గమనించిన ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇచ్చి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ హాస్పటల్‌లో చేర్పించి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉండడంతో తిరిగి వసతి గృహాలకు పంపించినట్లు తెలిపారు. హాస్టల్‌లోని ఆహారం తినడంతో విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు వస్తున్న వార్తలలో ఎలాంటి వాస్తవం లేదని కలెక్టర్ చెప్పారు.

# నాటి అమరుల త్యాగాలే నేటి స్వతంత్ర ఫలాలు

### అమరులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు శాంతియుతంగా, అహింస మార్గంలో నడవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నాటి అమరుల త్యాగాలే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర ఫలాలు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవంలో పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాపాడుకోవడానికి ఎందరో మహనీయులు సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి అద్భుతమైన సాహసం, ధైర్యాన్ని చూపుతూ ప్రాణంపోయినా లెక్కచేయకుండా దేశానికి స్వాతంత్ర్యమే ముఖ్యమని భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించారని గుర్తు చేశారు. వారి త్యాగాలను నేడు గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించడమే కాకుండా అమరులను స్ఫూర్తిగా తీసుకొని శాంతియుతంగా, అహింసా మార్గంలో దేశానికి, ప్రజలకి సేవ చేసేందుకు ముందుకు నడవాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి వివి అప్పారావు, హౌజింగ్ ఈఈ ధర్మారెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఈఓ అశోక్, డిడబ్ల్యు నరసింహారావు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డియస్పీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను కోదాడ డియస్పీ శ్రీధర్‌రెడ్డి గురువారం వార్షిక తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్ రికార్డులను,కేసుల పురోగతులను పరిశీలించారు. తనిఖీల కార్యక్రమంలో హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, ఎస్ఐ రవీందర్‌నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

### 2029లో తెలుగుదేశం పార్టీదే అధికారం

### రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహ్ములు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : 2029లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహ్ములు ఆశాభావం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ వెళ్లి తిరుగు ప్రయాణంలో మాల్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ 1982లోనే తెలుగుదేశం పార్టీ అధికారం రావడంతోనే తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని, తెలంగాణ ప్రజలు వెట్టిచాకిరి నుండి విముక్తి పొందారని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశంతోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో అక్టోబర్ 26 నాడు సభ్యత్వాలు ప్రారంభించారని, 31వ తేదీ చివరి రోజు అని, ఇప్పటివరకు తెలంగాణలో 1,71,300 సభ్యత్వాలు సుమారుగా చేర్పించారని ఆయన అన్నారు. కొత్తవారు 80%, పాతవారు 20 శాతం చేరారు అని ఆయన అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో త్వరలోనే రెండు లక్షల సభ్యత్వాలు దాటుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్. విజయకుమార్, టిడిపి నాయకులు వుప్పల రమేష్, జూలూరు శ్రీధర్, రావిరాల సీనయ్య, రెడ్డగోని పెద్దయ్య, దోటి సంతోష్, ఏదుల సాలయ్య, ఏదుల బాలయ్య, సిద్ధ గొని నరసింహ, పాలకుర్ల వెంకటయ్య, ఏ.అబ్బయ్య, దువ్వ వెంకటేష్ తదితరులు ఉన్నారు. డాక్టర్ విజయ్ కుమార్‌తో రాష్ట్ర అధ్యక్షుడు ప్రత్యేక భేటీ చింతపల్లి మండలంలో జోరుగా చర్చలు సైకిల్ పై సవారు చేస్తున్న డాక్టర్ విజయ్ కుమార్ ఆపిల్ హాస్పిటల్ ఎండి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బత్తుల విజయ్ కుమార్‌తో రాష్ట్ర అధ్యక్షుడు ప్రత్యేక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన పార్టీపై చర్చించారు. సభ్యత్వ నమోదు, వచ్చే సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్. విజయ కుమార్ మాట్లాడుతూ జడ్పీటిసి సీటు తనకు కేటాయించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో తెలుగు దేశం పార్టీ పూర్వ వైభవం వస్తున్నట్లు డాక్టర్. విజయకుమార్ తెలిపారు. త్వరలోనే చింతపల్లి మండలంలో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తల ఆశీర్వాదంతో, ప్రజల ఆశీర్వాదంతో జడ్పీటిసిగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డుభద్రతా నియమ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### – ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

### – లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్‌రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రోడ్డు భద్రతా నియమనిబంధనలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు.గురువారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం నంద ద్విచక్ర వాహనదారులకు,లారీ డ్రైవర్స్‌కు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణం చేసే సమయంలో వాహనదారులు, డ్రైవర్లు హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాల నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపటం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు పరిమితి మించి వేగంగా నడపరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, చిన్న వయస్సులోనే పిల్లలకు రోడ్డు భద్రతా నియమాలు నేర్పించడం వలన భవిష్యత్తులో దురదృష్టకర సంఘటనలను నివారించవచ్చున్నారు.మాజీ 9 వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మజైలు 30 మందికి హెల్మెట్లు అందించడం పట్ల పలువురు అభినందించారు. వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తుమ్మ మర్రెడ్డి,కాకి శ్రీధర్,ప్రేమ్‌సాగర్,భూపాల్‌రెడ్డి, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాసరాజు, రామిశెట్టి శ్రీనివాస్,సత్యనారాయణ, సులువ చంద్రశేఖర్, పార సాయినాయుడు,పిల్లి శివశంకర్, దగ్గుపాటి బాబురావు, ఈశ్వరచారి, గడ్డం రాజు, అచ్చయ్య,ట్రాన్స్‌పోర్ట్ యజమానులు,ఆటో యూనియన్ యజమానులు పాల్గొన్నారు.

### సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్

# లెవెల్ 2 పరీక్షకు ఎంపికైన నాగార్జున విద్యార్థులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సాఫ్ ఎన్ ఎల్‌టిటి 2025 హైదరాబాద్ వారిచే ఈనెల 11న నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ లెవెల్ 1 ఎగ్జామినేషన్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఎన్ఎస్ఈఎంఎస్ 2025 లెవెల్ 2 పరీక్షకు మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాథ్స్ విభాగంలో 10 మంది, సైన్స్ విభాగంలో 12 మంది, ఇంగ్లీష్ విభాగంలో 13 మంది విద్యార్థినీ విద్యార్థులు లెవెల్ 2 పరీక్షకు ఎంపికైనట్లు వారు తెలిపారు. లెవెల్ 2కు ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఐఐటి, నీట్ పోటీ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో విద్యార్థులు పోటీ పడడంతో పాటు లెవెల్ 2 ఎగ్జామినేషన్‌కు అర్హత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న గౌడ్, మహమ్మద్ మతిన్, నేతి సౌమ్య, రాజేశ్వరి, నవ్య, మౌనిక, సునీత, ప్రియాంక, హేమలత, ప్రియాంక, పావని, యాస్మిన్ విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

